
# షోడా నాయుడు

శ్రీరమణ



మిటమిటలాడే మిట్టమధ్యాన్నపు ఎండ అతని పాలిట చల్లటి వెన్నెల –

పొడుగాటి ఖాకినిక్కరు, చేతుల్లేని బనీను, ఉంగరాల జుత్తు – విశాలమైన నవ్వునిండిన ముఖంతో –, గతుకుల రోడ్డు మీద అతి జాగ్రత్తగా షోడా బండిని నెట్టుకుంటూ వెళ్తాడు – ఓ కొమ్ముకి బియ్యం సంచీ, బండి రెండో కొమ్ముకి నీళ్ళ బాల్చీ తగిలించి కొమ్ములకి అడ్డంగా డజనుషోడాల కొయ్యకేసు పెట్టుకుని సుతారంగా బండి దొర్లిస్తాడు.

వీధి మొగలో బోణీబేరం తగలగానే సైకిల్ ట్యూబుముక్క తొడిగిన ఓపెనర్‌తో కీక్...కీ...కీక్ మని అయిదారు పక్షికూతలతో షోడా కొట్టేవాడు. ఆ దెబ్బతో వీధి అంతటికీ దాహమయ్యేది. నోటి కేకలతో పనిలేకుండానే ఓ డజను బుడ్లు ఖాళీ చేసుకుని బండిని మరో వీధికి మళ్ళించేవాడు. అసలు పేరు ఏమోగాని అందరూ అతన్ని "షోడా నాయుడు" అంటారు.

రావిచెట్టు సెంటర్లో, శివాలయం దగ్గరా బండి



ఆపేవాడు – అక్కడ పేకాట రాయుళ్ళకి ముక్క కలవక ఉక్కపోస్తుంటే – "సోడా తాగండి అదే కలుసుద్ది" అని చొరవ చేసి షోడాలు కొట్టేవాడు. ఆడే నలుగురితోబాటు చూసే పదిమందీ తాగితే పది సీసాలు ఖర్చయ్యేవి. ఖాళీ బుడ్లని ఓ వరస లోకి సర్దుకుని, పైన కప్పిన గోతం బొంత మీద నీళ్ళు చిలికి బండిని యింకో దిశకు వడిపేవాడు. నాయుడికి మర్యాదలు తెలుసు –

ఊళ్ళో పెళ్ళి సందడి తగిలితే పందిరి నీడలో బండి ఆపి పెళ్ళివాళ్ళకి అడక్కుండానే యిచ్చేవాడు. కొట్టే ముందు షోడా మూతిని నీళ్ళ బాల్చీలో ముంచి తీసి, కుదిపి "నలకలు నూసుకుంటారా" అని సవాలు విసిరినట్టు బుడగలు తేల్తున్న సీసాని చూపించి, నాట్య భంగిమలో వయ్యారంగా అదిమి పెట్టి షోడా కొట్టి మర్యాదగా చేతికి యిచ్చేవాడు. వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకునేవాడు కాదు. "... అమ్మమ్మా ఎంత మాట... ఇంటాయన మర్యాదకి మడిసి, పెళ్ళి కొచ్చిన చుట్టాలకాడ డబ్బు తీసు కున్నానని తెలిస్తే ఆయన చంపేస్తాడు... మేం మేం చూసుకుంటాం లెండి" అని భరోసాగా వెళ్ళిపోయేవాడు. అంతా కలిపి నాల్రూపాయలు అవదు. వెలకు మించిన కితాబు ఇంటాయనకి అందించి మళ్ళీ రోడ్డెక్కేవాడు.

నాయుడుకి లౌక్యం తెలుసు. కొన్ని ఇళ్ళల్లోకి సరాసరి వెళ్ళిపోయి చప్పుడు కాకుండా బొటన వేలుతో షోడా నొక్కేసి యిచ్చేవాడు. అంటే ఆ ఇంట్లో వేవిళ్ళ తల్లి వున్నట్టు గుర్తు – ఒకే షోడాని సగం తాగాక మళ్ళీ గుండు బిగించి, రెండు షోడాల్లా పిల్లల్ని మాయచేసి పెద్దలకి ఆదా చేసే చిట్కాలు తెలుసు.

మా ఊరి మగ్గాల వీథిలో రావికొమ్మలూ వేపకొమ్మలూ పడుగూ పేకల్లా కలిసిపోయి నేల మీద ఎకరం నీడపరిచేవి. షోడా రథం రాగానే – పాటలేని కోలాటంలా సాగే మగ్గాల మోత ఆగిపోయేది. వంద గడియారాలు ఠక్కున ఆగి పోయి కాలమే నిలిచిపోయినంత నిశ్శబ్దంలోంచి బిలబిలా మగ్గాల మీంచి అంతా బయటకు వచ్చేవారు. బయట పడుగుడుప్పే చేతులక్కీ, పేక కూర్చే రెక్కలకీ షోడాలిచ్చి సేద తీర్చేవాడు. ఆ వీథికి అది ఆటవిడుపు. బియ్యం కొలిస్తే బియ్యం, చిల్లర యిస్తే చిల్లర తీసుకుని కాసేపు కబు ర్లాడి, ఖాళీసీసాల గలగలలతో బండిని ఇంటిదారి పట్టించేవాడు.


అంత వరకూ నాయుడుని అంటకాగి నేనూ తిరిగే వాణ్ణి. సెలవల్లో హాయిగా ఓ పాటా ఓ ఆటా లేకుండా ఎండనా కొండనా పడి నాయు డితోపాటు వీధినపడి ఆగితే ఆగుతూ, నవ్వితే నవ్వుతూ, విన్నవేవింటూ... నీ కెందుకొచ్చిన తిప్పలురా దేవుడా...? తప్పదు మరి. "పాల కోసం నల్లరాయి మొయ్యాలని" అమ్మ అప్పడప్పుడు అంటూ వుంటుంది. పాలగోడేవా రాయి గొడవా నాకు తెలియదుగాని ఈ తిప్పలు ఎందుకంటే – అప్పటికి... అంటే నేను ఏదో క్లాసు కుర్రాణ్ణి – నా దగ్గర నాలుగువందల నలభై ఏడు... కాదు... అరవై మూడు పిండిగోళీలు, నూట పదిహేడు సీసంగోళీలు, పదహారు పింఛాలూ వున్నాయి. కొన్నవీ వున్నాయి గాని చాలా వరకు ఆడిగెలిచినవే?

ఇంతవరకు గోపిగాడి దగ్గరగాని, అబ్బులు దగ్గ రగాని లేదు. వాళ్ళేంటి అసలు మా వాళ్ళ దగ్గర ఎవరి దగ్గరా ఇన్ని లేవు. కాని ఎన్నివుండి ఏం లాభం? నా దగ్గర ఒక్క షోడా గోళీ అయినా లేక పోయె. శీనాయ్ దగ్గరా గోపీగాడికీ రెండేసి వున్నాయి. ఆ గోళీలో ఓ దర్జా వుంది. అది చేతిలో వుంటే తగినంత బరువూ పరువూ. నేను అనడం కాదు "తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల – నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు..." అని మా మాస్టారు కూడా ఒప్పుకున్నారు. దాంతో ఆ నీలం గోళీ సంపాయించి తీరాలన్న పట్టుదల నాలో పెరిగి పోయింది. అది కొట్లో దొరికేదైతే పదిపై సలుకాదు కదా ఆఖరికి అర్ధరూపాయైనా ఖాతరు చేసేవాణ్ణి కాదు. అసలా షోడా సీసా చేసిన వాడె వడో పెద్ద చవట. గోళీని గొంతులో వేసేసి, సీసా దవడలు నొక్కేసి బయటకు రాకుండా చేసే శాడు – లేకపోతేనా....

గోపీగాడితో చివరకి "యాభై సీసాలిస్తా ఒక్క నీలం యిస్తే" అని మారకానికి పెడితే వాడు "అమ్మా... ఆశ... దోశ.... అప్పడం..." అని నా బేరాన్ని గేలి చేశాడు. దాంతో ఆ గోళీ మీద మోజు మరీ పెరిగిపోయింది. పంతం వచ్చేసింది. గోపి శీనాయ్ నాకు మా రాజుల్లా కనిపిస్తున్నారు.

మా ఊళ్ళో కొంత మందికి దజను దజను





సొంత షోడా బుడ్లు వున్నాయి. వాళ్ళు కొంచెం గొప్పవాళ్ళు. సీసా అడుగున పచ్చరంగు, ఎర్రరంగు, తెల్లరంగు గుర్తులు పెట్టి వుంటాయి. రోజూ వాళ్ళ షోడాలు వాళ్ళకి గుర్తు ప్రకారం కొయ్యకేసులో పెట్టి ఇంటికి యిచ్చేసి వస్తాడు. మళ్ళీ నాయుడు రాత్రి పొద్దుపోయాక ఖాళీ బుడ్లు తెస్తాడు. వాళ్ళు ఊరి వాళ్ళ ఎంగిళ్ళు ఫుచ్చుకోరుట! ఇదిగో ఆ గోళీ గాళ్ళకి సొంత సీసాలున్నాయి. మరి పగిలి పోయాయో, వీళ్ళేబద్దలు కొట్టేశారో... మరి చెరి రెండూ సంపాయించారు. సీసా చేసిన వాళ్ళనీ, గొప్పవాళ్ళనీ తిట్టుకుంటూ, ఏడ్చుకుంటూ కూచో డంకన్నా షోడా నాయుడిని ఏదో విధంగా మచ్చిక చేసుకోవడం మంచిదారిగా తోచింది. ఆ పనిలో పడ్డాను. దాంతో వచ్చింది ఈ తిరుగుడూ తిప్పలూ...

* * *

పొద్దుటిపూట సూరీడు నా కంటికి నీలంగా కనిపిస్తున్నాడు. తెల్లవారగానే నాయుడు ఇంటికి వెళ్ళేవాణ్ణి. శుభ్రంగా అలికి ముగ్గులుపెట్టిన ఒంటిని ట్రాడి పాకలో – షోడా మిషను పక్కనే నిలువెత్తు గ్యాస్ సిలిండరూ – ఆ పక్కన గూళ్ళ గూళ్ళ కొయ్య బీరువా వోరగా మట్టిగోడకి చేర్చి వుండేది. ఎర్రగా గుండ్రంగా వుండే రబ్బరు ఉంగ రాలు దండగుచ్చి నిట్రాడి మేకుకి వేలాడుతూ వుండేది. గ్యాస్‌బండకీ, మిషన్‌కీ కుంకుమ బొట్లూ మందారపువ్వు పెట్టివుండేది.

నాయుడు స్నానం చేసి పెద్ద బొట్టు పెట్టు కుని తడి తువ్వాలు చుట్టుకుని గుళ్ళో పూజారిలా వుండేవాడు.

ఖాళీ బుడ్లు ఒక్కొక్కటీ జాగ్రత్తగా కడగడం, మూతి ముందరవుండే రబ్బరు చక్రాలను తనిఖీ చేసి అవసరమైతే మార్చడం, నీళ్ళు గరాటులో వడ కట్టి కొలత ప్రకారం సీసాల్లో పొయ్యడం – ఇదంతా ఒక ఘట్టం. తరువాత దణ్ణం పెట్టుకుని మొహానికి తీగతో అల్లిన చిక్కం తగిలించుకుని షోడాలు పట్టే పనిలో దిగేవాడు. మిషన్‌లో కాయబిగించి గిరగిర గిరా తిప్పి, ఎడం చేత్తో గ్యాస్ హాండిల్‌ని పక్కకి తిప్పి 'ఛస్' మని చప్పుడు రాగానే మిష న్‌లో గుండు బిగిసిన సీసాని తీసి ఇంకో బుడ్డిని బిగించేవాడు. లెక్క పెట్టే పనిలేకుండానే పన్నెండు తిప్పలకి కుడిచెయ్యి దానంతట అదే ఠక్కున ఆగిపోయేది. పట్టిన కాయల్ని కొయ్యగూళ్ళో పెట్టేవాడు. ఆ గూడు నిండాక చెక్కతొట్లో గడ్డిపరకలు పరిచి, నీళ్ళ జల్లి జాగ్రత్తగా పసిబిడ్డల్ని పొత్తిళ్ళలో పడుకోపెట్టినంత ముద్దుగా సర్దేవాడు. చివరాఖరుకి ఊళ్ళో గొప్పవాళ్ళ బుడ్లు పట్టి కేసుల్లో సర్దేవాడు. షోడాల వ్యవహారం మొత్తం తనే చేసు కునేవాడు. పూజ చేసినంత శ్రద్ధగా చేసేవాడు. లేత ఆకుపచ్చ సీసాలలో నీలం రంగు గోళీలు... ఆకు చాటు నేరేడు పళ్ళలా నన్ను ఊరిస్తున్నాయి. అబ్బ ఎన్ని నీలాలో...? రోజూ నేను వెళ్ళడం దీక్షగా అతన్ని చూడటం నాయుడు గమనించాడు.

"రోజూ నీకేం పని ఇక్కడ... వేరే పనీపాటూ లేదా" అన్నాడు కొంచెం కోపంగా...

"షోడా గోళీ యిస్తే... డబ్బులికే..." నీళ్ళు నములుతూ గుప్పెట విప్పి చిల్లర డబ్బు చూపిం చబోతే – నాయుడు తోక తొక్కిన తాచులా ఖస్సున లేచాడు.

"ఎవ్వడైనా ఈ ఛాయలకి వచ్చినా, షోడా గోళీలు అడిగినా వూరుకునేది లేదు – మర్యాద దక్కదు. .. ఫో... ఎళ్ళు" అని గసిరి కొట్టాడు. తీగ వల తగిలించుకున్న నాయుడు బోనులో పులిలా హూంకరించాడు. భయంతో పరిగెత్తుకు వెళ్ళిపో యాను. నాయుడికి (అనవసరంగా) అంతకోపం ఎందుకొచ్చిందో తరువాత తెలిసింది. గోళీ అడ గటం చాలా తప్పట. అపశకునమంట. షోడా పగిలితే కదా గోళీ వచ్చేది. షోడాలు పగిలితే నష్టం కంటే ప్రమాదం ఎక్కువట. నేను అన్నది చాలా తప్పు మాటని అర్థమైంది. మనసులో లెంపలేసుకున్నాను. కాని గోళీ మాత్రం కావాలి! అందులో రాజీ లేదు. ఇది జరిగాక ఒక వారం రోజులు నాయుడు కంట పడలేదు. తరువాత నాయుడు బండి ఎదురైనప్పుడల్లా డబ్బులిచ్చి షోడా తాగడం మొదలుపెట్టాను. ఒక్కోరోజు రెండు మూడు షోడాలు తాగాల్సి వచ్చేది. ఏం చేస్తాం మరి? హాయిగా ఏ జీళ్ళో ఐస్‌ఫ్రూటో, పప్పచెక్కో మిగతా పిల్లల్లా కొనుక్కు తినకుండా వుల్లగా కషాయంలా జ్వరం వాళ్ళలా ఈ షోడాలు తాగడం – తేన్చుకుంటూ తిరగడం... నా మీద నాకే జాలి వేస్తోంది. కాని తప్పదు. నాయుణ్ణి మచ్చిక చేసుకోవాలి. వంద సీసాల్లో ఒక్కటి పోనీ ఒక్కటి చిట్లిపోకూడదా అని వెయ్యి దేవు ళ్ళకి మొక్కేవాణ్ణి. ఎప్పటికైనా నాయుడు మనసు మారకపోతుందా, చెయ్యి జారక పోతుందా అనే ఆశ ఆ బండివెనుక నన్ను నడిపిస్తోంది. అదేదో సామెత చెప్పినట్లు ఎద్దు వెనక నక్కలా ఎండా కొండా అనక నాయుడిని వెంటాడి తిరుగుతున్నా.

* * *

షోడా నాయుడు టంచన్‌గా నెలకోసారి గ్యాస్ బండకోసం టౌన్ వెళ్తాడు. పసిగట్టి టైలరుగారి అరుగుమీద కాపువేశా.

ఖాళీ గ్యాస్ బండని నిలువుగా సైకిల్‌కి కట్టు కుని నిక్కర్‌మీద సిల్కు చొక్కా వేసి ఆవడం రాసి ఉంగరాలు దువ్వి, నల్ల కళ్ళద్దాలు పెట్టు కుని జాయ్‌గా బెల్ కొడుతూ బయలుదేరాడు. తీరా అరుగుదాకా వచ్చేసరికి టైలర్‌గారి తమ్ముడు తగిలాడు. కేయిటాం (కువైట్) నుంచి ఆ రోజే వచ్చాడు. చూసీ చూడగానే నాయుడు విశాలంగా నవ్వి సైకిల్ పక్కకి తీసి టైలర్‌గారి అరుగుమీద కాలుపెట్టి ఆగాడు – "ఏం తమ్ముడూ ఎప్పుడూ రావడం"తో మొదలుపెట్టి జవాబుకోసం ఆగ



## హిందూ –మఠాధిపతికి– ముస్లిం రక్షణ!

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్నీ, ఏక త్వంలో భిన్నత్వాన్నీ ప్రదర్శిస్తూ వచ్చిందనడానికి చరిత్రలో ఎన్నో సాక్ష్యాలున్నాయి. హిందూ, ఇస్లాం మతాలు పరస్పర గౌరవంతో మెలిగా యనడానికి సాక్ష్యంగా వారూ వీరూ వివా హాది సంబంధాలు నెలకొల్పుకున్నారు. ఉత్సవా లలోనూ, ఉభయుల పండుగ దినాలలోనూ కలసిమెలసి మెలిగారు. హిందువులు రాజు లుగా వున్నప్పుడు సైన్యంలో ముస్లిములుండే వారు. అలాగే, ముస్లిం రాజుల కొలువులో హిందువులుండేవారు. హిందూ పండితులనూ, కవులనూ గౌరవించిన ఎందరో ముస్లిం రాజులు న్నారు. ఇప్పుడు దేశంలో మత కలహాలు అప్పుడ ప్పుడూ ప్రజ్వరిల్లుతున్నా, పరస్పర విశ్వాసం నిలిచే వుందనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. అటువంటి అపురూపమైన ఉదాహరణల్లో, కర్ణ టకలోని సోందామఠం ఒకటి. ఉత్తర కన్నడ ప్రాంతమైన సిర్సిలోని సోందామఠం బ్రాహ్మణు లకు పవిత్రమైన స్థలం. ఆ మఠాధిపతులు కూడా బ్రాహ్మణులే. అయితే, ఆ బ్రాహ్మణ మఠాధిపతులకు అంగరక్షకులుగా వుండేవారు మాత్రం ముస్లిములు! ఆ సదాచారం పూర్వం నుంచీ ఇప్పటివరకూ కొనసాగుతూనే వుంది. ఆ మఠాన్నాశ్రయించుకుని రెండు ముస్లిం కుటుంబాలున్నాయి. ఈ కట్టుబాటు ఏనాడు పుట్టిందో కానీ, ఇప్పటికీ సజీవంగా వుండడం విశేషం.

ముస్లిం అంగరక్షకులు మఠాధిపతులకు అంగ రక్షకులుగా వుండడమే కాక, ఆ మఠం ఆధ్వర్యంలో జరిగే జాతర, రథయాత్రలోనూ, నవరాత్రుల పూజల్లోనూ కుటుంబాలతో సహా భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ వుంటారు. మత ద్వేషం విస్తరిస్తున్న ఈ రోజుల్లో సోందా మఠం అనుసరిస్తున్న మార్గం మత సామరస్యానికీ, దేశ సమగ్రతకూ అపురూప నిదర్శనం అనవచ్చు.

– కంబళి




## గొప్ప వారి గోత్రాలు

పురాణకాలం నుండీ పురుషోత్తములుగా కీర్తిం పబడుతున్నవారు అయిదుగురున్నారంటూ ఒక చాటు కవి వాళ్ళపై కదు చమత్కారంగా అల్లిన చాటు శ్లోకమిది.

"మాతృద్రోహీ, పితృద్రోహీ,
భ్రాతృద్రోహీ, తథైవచ,
మిత్రద్రోహీ, గురుద్రోహీ –
పంచైతే పురుష పుంగవః"

తల్లికి ద్రోహం చేసిన వాడొకడు, తండ్రికి ద్రోహం చేసిన వాడొకడు, అన్నకు ద్రోహం చేసిన వాడొకడు, స్నేహితునికి ద్రోహం చేసిన వాడొకడు, గురువుకు ద్రోహం చేసిన వాడొకడు. ఇలాగా ఈ అయిదుగురు ద్రోహులూ పురుషోత్తములుగా పరిగణింపబడినారన్నది పై శ్లోకం అర్థం.

అసలు అంతరార్థమిది – పరశురాముడు (మాతృద్రోహి), ప్రహ్లాదుడు (పితృద్రోహి), విభీష ణుడు ( భ్రాతృద్రోహి), అర్జునుడు (మిత్రద్రోహి – గయునికోసం శ్రీ కృష్ణునితో తలపడినాడు కదా!) భీష్ముడు ( గురుద్రోహి– అంబ కొరకు పరశురా మునితో తలపడినాడు కదా!)

పై వారు తమవారిని ఎదిరించుట కేవలం మరేదో మహత్తరాశయసిద్ధికే కదా! కానీ వారిని తమాషాగా ద్రోహులన్న ముద్రవేసి వారిని మనం చిరకాలం గుర్తుంచుకొనేలా ఈ శ్లోకరత్నాన్ని కానుక చేసిన కవి ఋణం తీర్చుకొన లేనిది.

శ్రీమతి గొల్లాపిన్ని

---

కుండా "– కొయిటాం ఎడారికదా షోడా బేరం బానే వుంటదనుకుంటా... అక్కడసలు నీళ్ళుం డవు గందా షోడాల మీద బతకాల్సిందే... అంతా డబ్బున్నోళ్ళు గదా సొంత మిషన్లుంటాయను కుంటా... తమ్ముడూ! వాళ్ళది ఎడం చేతి వాటం గందా మిసనుకి యాండిలు ఎటేవుం టది పైగా మున్నూట అరవై రోజులూ నుకంగా ఎండే గందా... ఎండంటే యాపారమే..." విని పీనీ అక్కడే కూచుని పేపరు చదువుకుంటున్న పంతులుగారు అడ్డంపడి తమ్ముణ్ణి ఆదుకున్నారు.

నేను అక్కడే నక్కికూచున్నా. నాయుడు వెళితే నాకు అవతల బోలెడు పనివుంది.

బయలుదేరుతున్న వాణ్ణి మళ్ళీ పనిమాలా ఆపి... అవలీ పంతులుగారు పెద్ద జిడ్డు – పనిమాలా ఆపి "లోకం అంటే షోడా ఒక్కటే కాదు... ఇంకా బోలెడున్నాయ్... చూడు పేపరు చూడు... రాజా భరణాలు రద్దు చేసింది ప్రభుత్వం... ఇహ నించి మా రాజులంతా తరాజులే... ఇహనించి చచ్చినట్లు వాళ్ళబతుకు వాళ్ళు బతకాల్సిందే.." ఆగకుండా వెళ్తున్న ధారని ఈసారి నాయుడు అడ్డుకున్నాడు.

"వాళ్ళకేం సామీ ఎంత చెడ్డా మారాజులు. కిరీటం వూసలకోటు వుంటది. నాలాగా ఒంటి కాయ మిసన్‌తో తంటాలు పడాల్సిన పన్లేదు. వాళ్ళ రాజ్యంలో వాళ్ళు మూడుకాయ మిషన్లు ఏదో ఇరవయ్యో బిగించుకుని రోజుకి పది గ్రోసుల బుడ్లు కొట్టుకున్నా చాలు ఇల్లు రాజాగా గడి చిపోద్ది ఇందులో పెద్ద వెర్రీ అవాల్సిందేముంది" అంటూ రయ్యిన సాగాడు.

పంతులుగారికి నోట మాటలేదు.

అప్పటికే ఆలస్యాన్ని భరించలేకుండా వున్నాను. రెండు క్షణాల్లో నాయుడింటికి పరుగెత్తాను. ఎవరూ లేరు. నట్టింట్లో పసిపిల్ల కూచుని ఆడుకుంటోంది. నన్ను చూసి ఒక్కసారి ఏడుపు అందుకుంది. వాళ్ళమ్మ లోపల్నించి వచ్చింది. నేను కొంచెం ఆత్రుత, ఆయాసం నటిస్తూ "మా అమ్మకి షోడాగా వుంది. ఒక జ్వరం తీసుకు రమ్మంది" అని ధైర్యంగా నమ్మకంగా చెప్పాను.

"నాయుడు టౌనెళ్ళాడు. పట్టిన బుడ్లులేవు. అయినా ఆయన లేనప్పుడు ఇంటికి సీసాలిస్తే తిడతాడు – నాకు తెలవదు" అనేసి ఏడ్చే పిల్లని చంకనేసుకు లోపలికి వెళ్ళిపోయింది.

అరెరే... సీసా దక్కించుకుని గోళీ లాగేద్దామను కున్నా – అనక ఏమైతే అదవుతుంది. నాలుగు తిట్టో కొట్టో దాని ఖరీదు అమ్మకడుతుందనుకున్నా – కాని ఈసారి కూడా గోళీ కంచా చేరలేదు.

* * * * *

శ్రీరామ నవమి.

రామాలయం దగ్గర హరికథలు మొదలైనాయి. రాత్రి ఏడింటికి మొదలై మూడు గంటలు సాగు తుంది కథ. నాయుడు భక్తితోనూ బండితోనూ వచ్చేవాడు. కథ సగం నడిచాక పెట్రొమాక్స్ లైటు వెలా తెలా పోతుంటే – నాయుడు చెయ్యి చేసుకుని లైటుదింపి టక టకా గ్యాసుకొట్టి, పిన్ను తిప్పి భగ్గుభగ్గు మనిపించి లైటుని కళకళ లాడించేవాడు. ఆ ఖాళీలోనే దాసుగారికీ పక్కవా యిద్యాలకీ షోడాలు కొట్టి యిచ్చేవాడు. షోడా పక్షికూతలు మైకులోంచి రైలు కూతల్లా వినిపించి నిద్రావస్థలో వున్న భక్తులని మేల్కొలిపేవి.

అసలే దాసుగారికి మాటకారితనం జాస్తి కదా "– భక్తులారా ఈ యొక్క షోడా పరమాద్భుతంగా వుంది. పుచ్చుకునే వాళ్ళు పుచ్చుకోండి. కథా ప్రారంభం కాబోతోంది" అని మైకులో తేనువు లతో చెప్పడం, తర్వాత పదిపదిహేను షోడాలు చప్పుళ్ళు వినిపించేవి.

రోజూ ఈ విధంగానే నాయుడు దాసుగారినీ, భక్తులు షోడాల్నీ సేవిస్తున్నారు.

తర్వాత దాసుగారు నాయుడు మంచితనానికి మరింత ముగ్ధులై వేదాంత ధోరణిలో రెచ్చిపోయి – "ఆ యొక్క భక్తుడు... నిన్నే రూపముగా భజింతుమదిలో ... నీ రూపు మోకాలో, స్త్రీ చన్నో, కుంచెమో... అని కాళహస్తీశ్వర శతకం బులో అన్న విధంబుగా ఈ యొక్క నాయుడికి షోడా అన్నది పరమశివుడు... ఆ కంఠంలో వున్న గోళీవలన సాక్షాత్తూ గరళకంఠుడుగా గోచరించు చున్నాడు. ఆ యొక్క పరమశివుడు నాయుడుగా రికి ఆయురారోగ్య ఐశ్వర్యములు యిచ్చు గావుత! అని మైకులో దీవించారు. నాయుడికి పుణ్యం పురుషార్థం పుష్కలంగా దక్కుతోంది. దాసుగారు చెప్పాక ఆ యొక్క గరళకంఠుడిని చీకటి చాటున ఎత్తేసి గరళం సొంతం చేసుకోవాలన్న ఆలోచన వచ్చింది నాకు. కథ కొంచెం పాకానపడ్డాక ఆ పని చూద్దాం అనుకుని మనసుదిటవు చేసుకున్నా – ఆ రోజు రెండో రోజు ఏం జరిగిందో ఏమో లైటుకి నాయుడు గ్యాసు కొట్టలేదు. దాసుగారు షోడా తాగలేదు. నాయుడు భక్తుల్లో వున్నాడుగాని బండితో రాలేదు. తీరా తెలిసిందేమంటే హారతి పళ్ళానికి తెచ్చిన చిల్లరలో భక్తులు షోడాలు తాగు తున్నందున హారతిపళ్ళెం బొత్తిగా చిన్నబోతోందని హరిదాసుగారికి అర్థమైందిట. దాంతో నాయుడికీ దాసుగారికీ రాం రాం అయింది. నా సోడాగోళీ సీమద్రమారమణ గోవిందో హరి...

* * * *

నవరాత్రులు ఆఖరి రోజు –

కురుక్షేత్రం అను పాండవోద్యోగ విజయాలు నాటకం.

వేషగాళ్ళంతా మా వూరి వాళ్ళే. డైనమో పెట్టి లైటింగులూ వైరు వర్కులూ చేశారు. స్టేజీలూ తెరలూ కడుతున్నారు. వాళ్ళ ప్రయ త్నంలో వాళ్ళుంటే నా ప్రయత్నంలో నేనున్నాను. ఎటూ నాయుడు బండితోరాక మానడు. ఆ చీకట్లో ఓ సీసా లేపేసి, దాన్ని ఎక్కడ పగలగొ

ట్టాలో, సీసా పెంకులు ఎక్కడ పాతెయ్యాలో కూడా తేల్చుకున్నాను.

"పారా బ్రమ్మ... పరమేశ్వర... సదానంద" మొదలైంది. గళ్ళదుప్పటి నిండుగా తలనించి వేలదాకా కప్పకుని వెళ్ళాను. నాలో దొంగకళ పుట్టిపడుతోంది. ఊరి జనమంతా అక్కడే వున్నారు. మధ్య మధ్య తెరపడినప్పుడల్లా కాసిని షోడా మోతలు వినిపిస్తున్నాయి.

బండి ఓ పక్కగా నిలిపి, బుజం మీద షోడా కేసుతో నాయుడు జనం మధ్య కప్ప దాట్లు వేస్తూ తిరుగుతున్నాడు. నేను బాగా అనుభవంగల దొంగలా, అనుమానం రాకుండా నాయుణ్ణిసి ఓర కంట కనిపెడుతున్నా సమయం కోసం చూస్తున్నా – తెరలేచింది – మయ సభ సీను. చిట్టిబ్బాయ్‌గారు దుర్యోధనుడు. కిరీటం, గద, పూసలకోటు – ఫోకస్ లైట్లలో మెరిసిపోతూ నిజం దుర్యోధనుడిలా వున్నాడు. అటూ యిటూ రెండుసార్లు స్టేజి కొలుస్తున్నట్టు అదిమదిమి అడుగులేస్తూ పచార్లుచేసి... "ఆహా ఈ మయుని రచనా చమత్కారకుతి ఏమియో గాని..." అని మొదలుపెట్టి చాలాసేపు గడగడ డగడగ ఏమేమో అన్నాడు. నాకు గోళీలు డబ్బాలోవేసి మోగిస్తున్నట్టుంది. ఇంతలో స్టేజి మీద ఓ పక్కకి గదతో ఠీవిగా నడుస్తూ వచ్చి షోడా.. షోడా...అన్నాడు. అనడమేమిటి, స్టేజి పక్కనేవున్న నాయుడు "ఠకీక్"మని షోడా కొట్టి అందించడమేమిటి – రెప్పపాటులో జరిగిపోయాయి. దుర్యోధనుడుగారు ఖంగుతిని ఏం చెయ్యాలో తెలీక ఆ తికమకలో షోడా అందుకున్నాడు. ఆయన మెడపైకంటా ఎత్తిషోడా తాగడంలో – తలమీది కిరీటం జులపాల జుట్టుతోసహా చుట్ట చుట్టుకుని దబ్బుమని స్టేజి మీద పడిపోయింది. చిట్టిబ్బాయ్ పూసలకోటూ బట్టతలతో ఫోకస్ లైట్ల ముందు బిక్కచచ్చి నిలబడ్డాడు! స్టేజి పక్కన విశాలంగా నవ్వుతూ నాయుడు – జనం కేకలూ – ఈలలూ – చప్పట్లూ.. .

రారాజు గద కిందపడేసి "నీకు బుద్ధుందా లేదా" అని గద్దించాడు వచ్చే తేనువు ఆవుకుంటూ –

"తవరే కదండీ షోడా అన్నారు...?" అన్నాడు వినయంగా.

"నీ యవ్వ... షోడసోపచారాలు అనబోయి మాటందక నేచస్తుంటే నువ్వు షోడా యిస్తావా స్టేజీమీద... నేను నీకేం అపకారం చేశాన్రా. ఇంత దెబ్బకొట్టావ్..." అని నాయుడుగారు ఏడుపు గొంతుతో తిట్లు అందుకున్నారు. బండబూతులతో సహా అన్నిమాటలూ, అక్షరం వదలకుండా మైకులు లాగేశాయి. తెరదించేశారు. అప్పటికే చుట్టూ లైట్లు టపటపా వెలిగాయి. అంతా పట్టపగలుగా వుంది. నాటకం అభాసు అయిపోయింది.

"ఏంది పెద్ద లాద్రులాగా... మయ సభలో చెరువులూ చేపిల్లలూ గీపిల్లలూ రాగా లేంది షోడా వస్తే తప్పా- నా మీద యిరుసుకుంటా డేంది అళ్ళేక మద్దెలమీద పడ్డట్లు..." నాయుడు గొణుక్కుంటూ బండి దగ్గరకి వెళ్ళిపోయాడు.

జనం గగ్గోలుగా లేచారు. నా దొంగవిద్యని చూపిద్దామనుకుంటే దానికి ఈ విధంగా తెరపడింది. షోడా గోళీ మళ్ళీ చెట్టెక్కింది!

* * * *

వేసవి సెలవలు అయిపోయాయి. ఏడో క్లాసు పూర్తయింది. కాని షోడా గోళీ దక్కించుకోలేక పోయాను. మా వూళ్ళో పై చదువులు లేవు. నన్ను మామయ్యగారి వూరు విశాఖపట్నం పంపెయ్యడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాకు చెప్పరాని దిగులు పుట్టింది. మా ఊళ్ళో నేనూ మా అమ్మా పడిపోయిన ప్రహరీగోడల మధ్య పెద్ద పెంకుటింట్లో వుండేవాళ్ళం. మా చిన్నాన్న, పెదనాన్న వాళ్ళ వాటాకి వచ్చిన రాళ్ళూ, పెంకులూ అమ్మేసుకున్నారు. ఒక చిన్నగది మాత్రం పై కప్పూ గోడలతో నిలబడివుంటే అక్కడ మేమిద్దరం వుండేవాళ్ళం.

రోడ్డుమీంచి చూస్తే మా ఇల్లు రెక్కలు తెగి కిందపడ్డ జటాయుపక్షిలా వుండేది. అయినా నాకు అందంగా వుండేది. దొడ్లో పెద్ద చింత చెట్టూ నేరేడు చెట్టూ నరలబావి; గోళీలు బచ్చాలు వేలాబండా బిళ్ళంగోడు ఆడుకోవడానికి కావల్సినంత చోటూవుండేవి. ఇవన్నీ వదిలి వెళ్ళడం ఒక ఎత్తు అమ్మని వదిలి వెళ్ళడం ఒక ఎత్తు. వెళ్ళనంటే వెళ్ళనని మారాం చేశాను.


"ఏవుందిరా ఆర్నెల్లు... ఇట్టే తిరిగొస్తాయి నాన్నా... సెలవల్లోవచ్చేద్దుగాని..." అని అమ్మ ఎక్కిళ్ళు పెడుతూ నచ్చ చెప్పింది. ప్రయాణానికి అమ్మ అన్నీ సర్దుతోంది.


నేను గోళీలన్నిటినీ ఒకసారి తనివితీరా లెక్కపెట్టుకుని సిగరెట్‌పెట్టె డొక్కుమీద ఏ రకం గోళీలు ఎన్నెన్నో రాసి, ఆ జాబితానీ గోళీలనీ మైనప్పు సంచిలో మూటకట్టి నేరేడు చెట్టు మొదట్లో గుర్తుగా పాతర వేశాను.

అమ్మ నన్ను తీసికెళ్ళి విశాఖపట్నంలో మామయ్యగారింట్లో అప్పగింతలు పెట్టి వెళ్ళిపోయింది. నాకు ఆ వూరు ఏ మాత్రం నచ్చలేదు. ఇరుకిరుకుగా రాసేసిన రామకోటి పుస్తకంలా వుంది. పైగా తెలిసిన మొహం ఒకటీ లేదు. మా వూళ్ళో అయితే నాకు తెలియని మొహం లేదు. కొత్త బడి, కొత్త పంతుళ్ళూ – అంతా కొత్త – అమ్మ అప్పుడప్పుడు వుత్తరాలు రాసేది. అయినా అప్పుడప్పుడు అమ్మ కలలోకి వచ్చేది. ఒక్కోసారి పీడకలలు వచ్చేవి. గోళీల పాతరని పందికొక్కులు తవ్వేసి, దొడ్డినిండా చెల్లా చెదురుగా చేసినట్టు... ఉలిక్కిపడి లేచి అమ్మ చెప్పినట్టు ఆంజనేయస్వామిని తల్చుకుని పడుకునేవాణ్ణి.

సంకురాత్రి సెలవలకి పంపమని అమ్మ మామ






## మెటా-రియలిస్టిక్ హామీ

నీవు నన్ను పలకరించలేదని
నేనేమైనా అనుకుంటానేమోనని
ఒకవేళ మనసులో
నువ్వేమయినా అనుకుంటూ ఉన్నట్టయితే
మిత్రమా!
నీకిదే నా హామీ
నేనేమీ అనుకోనని–
నన్ను పలకరిస్తే వచ్చే లాభంగాని,
పలకరించకపోతే కలిగే నష్టంగాని.
నీకు లేదనే విషయం
నాకూ తెలుసుగనుక!

– కావల నాగభూషణం

యక్కి వుత్తరం రాసింది. రోజులు లెక్కపెడుతున్నా. ఎంతకీ రోజులు కదలవు. ఇక సెలవలు నాల్రోజుల్లో మొదలు. ఈ రోజా ఈ రోజా తీసేస్తే ఇహ రెండ్రోజులు. హమ్మయ్య అనుకుంటూ వుండగా – ఆ రోజు అన్నాల దగ్గర "ఇంగ్లీషులో పూర్‌గా వున్నావ్... వెధవ పల్లెటూరి చదువు... ట్యూషన్ పెట్టిస్తా... టైపు కూడా నేర్చుకో నువ్వక్కడికెళ్ళి చెట్లమ్మట పుట్లమ్మట గాలికోడిలా తిరగడమేగా... అంతకాపోతే మీ అమ్మే వచ్చి చూసి వెళ్తుందిలే..." అని మామయ్య చాలా మామూలుగా అన్న మాటలు నా గుండెల్లో దీపావళి ఔట్లులా పేలాయి. మెదడు కాసేపు పని చేయలేదు. అసలు మామయ్యగాడు అన్నదంతా నాన్సెన్స్ ఐ ఎగ్రీనాట్ (agreenot) ఒకి గ్యాసు. ఇంగ్లీషులో నేను పూర్‌ట! ఒట్టిదే – వాడిది దుష్టబుద్ధి వాడికి ఇద్దరు చిన్నపిల్లలున్నారు. వాళ్ళని సంబాళించడానికి నేను కావాలి. పైగా సెలవల్లో వాడి వైపు వైపు రిలేషన్ షిప్స్ వస్తారు. వాళ్ళు సింహాచలం, హార్బరూ సినిమాలూ వాళ్ళతోండా అన్నీ చూడాలి. అప్పుడు ఇంటిపట్టున వుండి పిల్లగాడిదల్ని నేను కాసుకోవాలి. ఇదిగాక కింగ్‌జార్జి ఆస్పత్రిలో ఎవరో రోగిష్టి పేషెంట్లున్నారు. వీడికి చుట్టాల్లో ఫ్రెండ్సుల్లో అవుతారు. వాళ్లకి పిండాకూళ్ళు పత్యంగా తీసికెళ్ళి యిచ్చిరావల్సింది నేనే గదా. వీడు స్వార్థబుద్ధితో కపటనాటకం ఆడుతున్నాడని నాకు అర్థమై పోయింది.

మామయ్య నా కంటికి రాజనాలలా కనిపించాడు. నిండు షోడాతో నెత్తిమీద ఒక్కదెబ్బ కొట్టి, బయట పడ్డగోలీతో హాయిగా ఆడుకోవాలనిపించింది.

మా అమ్మ వుత్త పిచ్చి తల్లి. తెల్లటివన్నీ పాలనుకుంటుంది. లేపోతేపాలకోసం వల్లరాయిని మొయ్యాలంటుంది. తమ్ముడు రాసిందంతా నిజమే అనుకుని "నాన్నా హాయిగా మామయ్య చెప్పిన విధంగా చదువుకో – టైపు మిషను కొట్టడం నేర్చుకో" అని వుత్తరం రాసింది.

చూస్తుండగా నా బతుకు షోడా గోలీలా అయిపోయింది. నన్ను విశాఖపట్నంలో వేసేసి దవడలు నొక్కేశాడు రాజనాల గాడు.

అమ్మ కొంగు వదిలాక, పరాయి పంచన చేరాక తెలీకుండానే కొంచెం పెద్దరికం వచ్చావరించింది. రోజులు గడిచినకొద్దీ నేనెందుకు వచ్చానో మామయ్య ఎందుకు పోషిస్తున్నాడో తెలిసొచ్చింది. అదే చిన్న గదిలో వాళ్ళు ఇంకొంచెం ముడుచుకుని నాకు చోటు ఇస్తున్నారు. అదే అన్నపు గిన్నెలో ఇంకొంచెం తగ్గించుకుని అన్నం పెడుతున్నారు. అమ్మంటే ఇష్టం, జాలీ తప్ప వాళ్ళకి వొరిగేదేమీ లేదని అర్థమై సిగ్గుపడ్డాను. ఇంకెప్పుడూ అర్థం లేని ఆలోచనలనీ, దిగుళ్ళనీ దగ్గరకు రానీలేదు. ఇప్పుడు గాలిపటాలు, బచ్చాలు గోలీలు పిల్లల ఆటల్లా అనిపిస్తున్నాయి నాకు.

ఇంటర్ కాగానే టైపు అర్హత జతచేసి ఓ బొగ్గుల కంపెనీలో ఉద్యోగం ఇప్పించాడు మామయ్య. ఇక నీ బతుకు నువ్వు బతుకు. శ్రద్ధ పట్టుదల వుంటే ప్రైవేట్‌గా చదువుకోవచ్చు– అని సలహా ఇచ్చాడు.

వేరే గది తీసుకున్నాను. అమ్మని కూడా వచ్చేయమన్నాను. "నేనిక్కడ లేకపోతే రాయీరప్పా గుమ్మాలూ తలుపులూ కూడా పీక్కుపోతారు" అనే సాకుతో అమ్మ అక్కడే వుంది. పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదువు దీక్షగా మొదలుపెట్టాను.

ఎట్లాగో అమ్మని వొప్పించి ఇల్లు బేరం పెట్టేశాం. నా డిగ్రీ చదువు తపస్సులా సాగిస్తున్నాను. వచ్చే దాంట్లో కాస్త జాగర్త చేసి అమ్మకీ నాకూ సరిపోయే సామాను ఏర్పాటు చేశాను. తాడూ బొంగరం అంటే అసలర్థం ఏమిటో ఇప్పుడు తెలిసింది. ఇంటి బేరం కుదిరింది. రిజిస్ట్రేషన్‌కి వెళ్ళాము. ఇన్నేళ్ళ తర్వాత మళ్ళీ మా వూరు వెళ్ళడం– ఏదో ఊరొదిలిన కొత్తల్లో అలజడిగా వుండేది గాని తర్వాత రాయి దెబ్బ నించి తేరుకున్న చెరువులా నా మనసు కుదుటపడింది. కొలతలూ, రాతకోతలూ అయ్యాక దస్తావేజు చదివి వినిపించారు పంతులుగారు. "దాన దమన క్రయ విక్రయాది సమస్త హక్కు భుక్తములతోనున్నూ, తరుజల పాషాణ నిధి నిక్షేపములతోనున్నూ..." అనగానే నా గోలీల పాతర ఒక్కసారి జ్ఞాపకం వచ్చింది. కాస్త మనసు కలుక్కుమంది. అట్లా అని పెద్ద బాధా కాదు... సంతకాల వ్యవహారం పూర్తి చేశాము. ఊరు చూడాలనిపించలేదు గాని షోడా నాయుడిని ఒక్కసారి చూడాలనిపించింది. కాని ఆ రోజే టంచెన్‌గా గ్యాసబండకి బొమ వెళ్లాడన్నారు. అతన్ని గురించి వాకబు చేస్తే– నాయుడు తాజా కబురొకటి చెప్పారు పంతులుగారు. మా వూరి నించి ఓ పదిమంది అయోధ్యకి ఇటుకలు నెత్తిన పెట్టుకు వెళ్ళారట– వాళ్ళు తిరిగి వచ్చాక 'దేశం అన్ని వేపుల నించీ లక్షల మీద రామభక్తులు వచ్చారనీ, పటాలాలు పటాలాలు మిలట్రీ దిగిందనీ, అసలా జనం జనం కాదు చీమల పుట్టలు....' అని చెబుతుంటే షోడానాయుడు కళ్ళుమెరిసిపోయాయట. "అబ్బా అంతమంది జనమా... అయితే యీ పక్షం లచ్చ బుడ్ల బేరం టిగిలుంటది. ఎవడైనా మిసను సెటప్ చేశాడా.... గిరాకీ గండా బుడ్డి రూపాయంటే ఎగరేస్తారు..." అని ఆత్రంగా షోడా సమాచారం అడిగాడట. పాపం వాడేం ఎదగలేదోయ్ అన్నారు పంతులుగారు– అంతా చెప్పి.

అమ్మ నా దగ్గరికి వచ్చేశాక కొత్తబలం, ఉత్సాహం వచ్చాయి. డిగ్రీ లాగించేసి, సర్వీస్ కమిషన్ కావడంతో ఆపైన మహాద్వారం గుండా డైరెక్ట్ రిక్రూట్‌గా ఆఫీసర్ ఉద్యోగ భాగ్యం దక్కింది. పునరావాసం, స్వయం ఉపాధి పథకాలకి సంబంధించిన శాఖలో మొదటి పోస్టింగ్ మా జిల్లాకే వేశారు.

ఓ రోజు పొద్దుట ఆఫీసుకి వెళ్ళగానే– తమరి కోసం మీ వూరు నించి షోడానాయుడు గారుట వచ్చారని చెప్పగానే లోపలికి పంపించమన్నాను.

ఖాకీ నిక్కరు, సిల్కు చొక్కా, నల్ల కళ్లద్దాలూ, కొద్దిగా నెరిసిన ఉంగరాల జుత్తు– ముఖంలో విశాలమైన నవ్వు– ఆఫీసు వాతావరణానికి జంకుతూ లోపలికి వచ్చాడు.

"నేను..." అని జ్ఞాపకం చేయబోతే– "తెలుసులే నాయుడూ కూచో... కూచో" అనేసరికి అతని మనసు తేలికపడింది. కూచుసీ కూచో నట్టు కుర్చీలో కూచున్నాడు.

"బావున్నావా– వ్యాపారం బావుందా..." అడిగాను చాలా చనువుగా.

గంభీరంగా నల్ల కళ్లద్దాలు తీసి, కుర్చీలో స్థిమితంగా కూచుని "పర్లేదండి. ఈ మధ్యనే అమ్మాయి పెళ్లి చేశానండీ. పక్క వూరేనండీ– సెకండాండు బాడీ మూడు కాయలది మిసను జర్మన్‌ది... బాగా కంకణంలా వుందండీ– మిగతా బల్లా గిల్లా యిక్కడే మోపు చేసి వాళ్ళకి యిచ్చానండి. అమ్మాయికి బుడ్లు పట్టడం వొచ్చండి... అల్లుడు ఊరి మీద గ్రోసు బుడ్లు కొడతాడండీ– ఇంటి కాడ బేరం నాలుగు డజన్లు వుంటాదండి... ఏదో ఆళ్ల బతుకు ఆళ్ళు బతుకుతున్నారు. మనకేం వెర్రీ లేదండి..."

వచ్చిన పని గురించి అడిగాను. పూర్తిగా కళ్లేలు వదిలేతే అడువు తప్పే ప్రమాదం కనిపించింది.

"ఏం లేదండీ. మనకిప్పుడు కొంచెం ఓపిక తగ్గిందండి. ఒంటికాయ మిషన్‌తో తిప్పలు పడలేకుండా వున్నానండీ. మూడు కాయల మిషను కొత్తది కొనుక్కోవాలనీ... తమరో మాట చెబితే అప్ప మంజూరవుతుందనీ యవ్వారం మొత్తం వీజీగా అవుతుందనీ చెప్పారండి..."

మధ్య మధ్య నిక్కర్ జేబు తడుముకుంటూ బెరుకు బెరుగ్గా చూసి మళ్ళీ నవ్వు ముఖం పెడుతున్నాడు. ఏదో పాపం ఇబ్బంది పడుతున్నాడనిపించింది.

"ఎందుకొచ్చిన సోడాలు– హాయిగా ఇక్కడికి వచ్చెయ్... ఏదైనా వేరే పని చూపిస్తా..." అన్నాను.

నాయుడు మొహంలో నవ్వు మాయమైంది.

"రావచ్చనుకోండి... కాని మన వూళ్ళో వున్నది మనదొక్కటే మిషనండీ. రోగం వచ్చినా, రొష్టొచ్చినా ఊళ్లో శానా ఇబ్బంది అయిపోద్దండి.. అందులో మన సోడాకి అలవాటు పడిపోయారు. .. అసలు పన్నెండు లిక్కలు ఎవడూ ఎయ్యడండీ... రావచ్చనుకోండి. కాని"

అతని నమ్మకాన్ని, అమాయకత్వాన్ని అర్థం చేసుకున్నాను.

"సర్లే నీ ఇష్టం" అనేసి కావలసిన వివరాలన్నీ అడిగి రాసుకున్నాను. "నెలరోజులు పడుతుంది. తప్పకుండా నీ పని అయ్యేలా చూస్తాను" భరోసా యిచ్చాను. నాయుడు ఏనుగు నెక్కినంత ఆనందపడ్డాడు. అల్పసంతోషి!

ఇంకేదో చెప్పాలనో, అడగాలనో వుంది గాని తటపటాయిస్తున్నాడు. మొత్తం మీద నానా హైరానా పడుతున్నాడు. నేను మళ్ళీ గట్టిగా మాట ఇచ్చాక కుర్చీలోంచి లేచి వినయంగా వెనక్కి అడుగులు వేస్తూ డోర్ దాకా వెళ్ళి చేతులు జోడించి దణ్ణం పెట్టబోయాడు. ఒక్కసారి ఏదో ఘల్లున కింద పడిన చప్పుడు. ఉలికిపాటుతో నాయుడు స్ప్రింగ్ డోర్ తోసుకుని కంగారుగా పెద్ద పెద్ద అంగలతో దాటిపోయాడు. ఏమిటా అని కుర్చీలోంచి లేచి నిలబడి చూద్దును గదా– స్ప్రింగ్ డోర్‌లు పంజరం వదిలిన పక్షి రెక్కల్లా టపటపా కొట్టుకుంటున్నాయి.

చెంగనాలు వేస్తున్న రువ్వాయి మెడలో పట్టెడ తెగిపోయి మువ్వలు చెదిరిన విధాన– మచ్చు తునకలు తునకలై గడగడా వడగళ్ళు రాలిన చందాన– నేరేడు పళ్ళు దోసిలితో గుమ్మరించిన తీరున– సోడా గోళీలు నా గది గచ్చు మీద పడి దొర్లుతున్నాయి.

ఒక్క క్షణం ఇంద్రజాలంలో ఇరుక్కున్నాను. బల్ల మీద పేపర్ వెయిట్లు గుండుసూది ములుకుల మీద బొంగరాల్లా గుక్కపెట్టి తిరుగుతున్నాయి.

గాలికి లేచిన కాగితాలు గాలిపటాల్లా గది నిండా ఎగురుతున్నాయి.

దిగులు గుబులు సంతోషం నన్నొక్కసారి ఆవరించాయి. స్ప్రింగ్ డోర్ వూగడం తగ్గి స్థిమితపడింది. నేను తేరుకున్నాను.

గచ్చు మీద దొర్లి దొర్లిపోతున్న నీలాల్ని మోకాళ్ళ మీద పాకి జాగ్రత్తగా పోగుచేశాను. గుప్పెడు నిండుగా గోళీలు– గుండెకు హత్తుకున్నాను...

నా చిన్నతనాన్ని ఇన్నేళ్ళు పదిలంగా తన మనసులో దాచి, స్వయంగా తెచ్చి నా కళ్ళ ముందు నిలిపిన మా నాయుడు సోడాల్లోనే కాదు మనసులోనూ నిలకడ లేదు. ఏమిచ్చి ఆ సిద్ధుడి రుణం తీర్చుకోగలను?

## సవతి ప్రేమకు సాక్ష్యం

**సవతి తల్లి పిల్లల్ని ఎన్ని కష్టాలు పెట్టిందీ చెప్పే కథలు మనకు బోల్డన్ని వున్నాయి. ఆఖరికి 'సవతి తల్లి ప్రేమ' అనే మాట వివక్షకు మారుపేరుగా, సరైన పోలికగా స్థిరపడింది. అంటే, సవతి తల్లికి తన భర్త పిల్లల మీద ప్రేమ వుండదు అనేదాన్ని ప్రపంచం విశ్వసించింది. ఈ విశ్వాసానికి, ఇప్పుడు శాస్త్రీయమైన కారణం కూడా తోడయింది. ఒకప్పుడు సవతి తల్లులే వుండేవారు, ఇప్పుడు సవతి తండ్రులు కూడా (పాశ్చాత్య దేశాల్లో ఎక్కువగా) వున్నారు. అసలు విషయమేమిటంటే, చిన్న వయస్సుల్లో (శిశు దశలో) చనిపోయే పిల్లల్లో, సవతి తండ్రులు, సవతి తల్లుల చేత చంపబడే వాళ్ళే ఎక్కువగా వుంటున్నారట! కెనడా, బ్రిటన్‌లలో నమోదైన పోలీసు రికార్డుల ప్రకారం, ఒక భార్యా భర్తకు పుట్టిన పిల్లల్లో కంటే, సవతి తండ్రో, సవతి తల్లో వుండి, రెండేళ్ళు అంతకు లోపు వున్న పిల్లల్లో మరణాలు రేటు 60, 70 శాతం ఎక్కువగా వుంటోందట! పిల్లల వయస్సు పెరిగేకొద్దీ అటువంటి మరణాలు రేటు తగ్గినట్టు కూడా తేలిందట.**



**మెక్‌మాస్టర్ యూనివర్శిటీకి చెందిన మార్టిన్ డాలీ, మార్గో విల్సన్ అనే సైకాలజిస్టు భార్యాభర్తలు ఈ అంశంపై చేసిన పరిశోధనను ఒక సైన్స్ మేగజైన్ ప్రచురించింది. ఇంగ్లండ్, వేల్స్‌లలో నైతే స్వంత పిల్లల కంటే, మారుటి పిల్లలు (నాలుగేళ్ళూ అంతకు లోపు) 15, 20 శాతం ఎక్కువ చనిపోతున్నారట. చనిపోతున్నారంటే సవతి తండ్రి, సవతి తల్లి చేత హత్య కాబడుతున్నారనే. ఎలుకలూ, పక్షులూ కోతుల్లో కూడా ఇటువంటి విదర్శనాలున్నట్టు ఆ పరిశోధకులు తెలియజేశారు. ఇంత అమానుషానికి, ఘాతుకానికి కారణమేమిటంటే, తమ శరీరమూ, రక్తమూ, జీన్స్‌కు వారసులుగా పుట్టిన వారిని ప్రేమించడానికి, పెంచడానికి చూపే శ్రద్ధా మురాగాలను, ఇతరులకు పుట్టిన పిల్లలపై చూపలేకపోవడమేనని ఆ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.**